నిశ్చయంగా నా ఉమ్మత్ లోని మగవారి కొరకు ఈ రెండూ హరాం (నిషేధము), వారి ఆడవారి కొరకు అనుమతించబడినవి.”

అలీ బిన్ అబీ తాలిబ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన ఎడమ చేతిలో పట్టు వస్త్రాన్ని, తన కుడి చేతిలో బంగారాన్ని పట్టుకుని, తన రెండు చేతులను పైకి ఎత్తి ఇలా అన్నారు: “నిశ్చయంగా నా ఉమ్మత్ లోని మగవారి కొరకు ఈ రెండూ హరాం (నిషేధము), వారి ఆడవారి కొరకు అనుమతించబడినవి.” [ప్రామాణికమైన హదీథు] [అబూ దావూద్, అన్నసాయీ మరియు ఇబ్న్ మాజహ్ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఎడమ చేతితో ఒక పట్టు వస్త్రాన్ని లేదా దానిలోని భాగాన్ని తీసుకొని, తన కుడి చేతితో ఆభరణాల నుండి బంగారాన్ని లేదా అలాంటి దానిని తీసుకొని, అప్పుడు ఇలా అన్నారు: పట్టు మరియు బంగారం ధరించడం పురుషులకు నిషిద్ధం. కానీ అవి మహిళలకు అనుమతించబడినాయి.

http://www.sunnah.global/hadeeth/te/show/4292